నేటి కందం- నేటికి అందం

అవిరళముగ మనుజులపై
శివ మెత్తు న్యుమోనియాకు చెక్ పెట్టంగన్
ప్రవిమలముగ జరుపగ వలె
నవగాహనతో న్యుమోనియా దివసంబున్ !!

(నవంబర్ 12 ప్రపంచ న్యుమోనియా అవగాహనా దినం)



-రాధశ్రీ
సెల్:9494481210

# నేటినిజం

తెలుగు దినపత్రిక

website2:www.netinijam.com2  ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433  E-mail : netinijam93@gmail.com

చురక

ఉచితాలు ప్రతీపార్టీ
ఉన్నతంగా ప్రకటిస్తది
గెలిచినంకా నిధుల్లేక
గల్లంతై వికటిస్తది
పిండికొద్దే రొట్టె కదా
ప్రజలకిదీ తెలిసుండు
నిండుంటనే గల్లపెట్టే
నిలకడగా అమలుండు



-వేల్పుల నారాయణ
9440433475

హైదరాబాద్  మంగళవారం 12-11-2024  NETI NIZAM Telugu Daily, RNI No.52865/93· Postal No. HQ/SD/258/2024-2026  సంపుటి :31  సంచిక:80  పేజీలు:6  వెల: రూ.1/-


## హిందూ, ముస్లింలు తెలంగాణ సర్కార్‌కు రెండు కళ్లలాంటి వారు : రేవంత్



హైదరాబాద్, నవంబర్ 11:హిందూ, ముస్లింలు తెలంగాణ ప్రభుత్వానికి రెండు కళ్లలాంటి వారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. సోమవారం రవీంద్ర భారతిలో నిర్వహించిన జాతీయ విద్యా దినోత్సవం, మైనారిటీ సంక్షేమ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అర్హులకు మౌలానా అబుల్ కలాం ఆజాద్ అవార్డులను ప్రదానం చేశారు. అనంతరం సీఎం మాట్లాడుతూ.. దేశంలో ఉన్నవి రెండే పరివార్లు అని.. ఒకటి మోదీ పరివార్ అయితే.. మరొకటి గాంధీ పరివార్ అని పేర్కొన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.

మోదీ పరివార్ ప్రజల మధ్య వైషమ్యాలు రెచ్చగొట్టేందుకు పనిచేస్తోందని దుయ్యబట్టిన రేవంత్.. గాంధీ పరివార్ దేశ సమైక్యతకు కృషి చేస్తోందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ను అధికారంలోకి తీసుకొచ్చేందుకు మైనార్టీలు కృషి చేశారని కొనియాడారు. ముస్లింలను తాము కేవలం ఓటర్లుగానే చూడటం లేదని, సోదరులు, కుటుంబ సభ్యులుగా భావిస్తున్నామని తెలిపారు. అందరూ అండగా ఉంటే.. విద్య, వైద్యం, ఉపాధి విషయంలో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపించుకుందామని తెలిపారు.

నాడు మౌలానా అబుల్ కలాం ఆజాద్ దేశ ప్రజలకు మెరుగైన విద్యను అందించేందుకు ఎడ్యుకేషన్ పాలసీని తీసుకొచ్చారని తెలిపారు. గతేడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ నుంచి పోటీ చేసిన ఒక్క మైనార్టీ ఎమ్మెల్యేను కూడా గెలిపించుకోలేకపోయినందునే ఒక్క మైనార్టీ నేతకు కూడా మంత్రి పదవి ఇవ్వలేదని సీఎం వివరించారు. కానీ.. షబ్బీర్ అలీని ప్రభుత్వ సలహాదారులుగా, అమీర్ అలీఖాన్ కు ఎమ్మెల్సీ పదవులు ఇవ్వడంతో పాటు కార్పొరేషన్లలోనూ అవకాశాలిచ్చామన్నారు. వైఎస్సార్ తర్వాత గడిచిన పదేళ్ల కాలంలో ఇప్పటి వరకూ సీఎంఓలో మైనారిటీ అధికారిని నియమించలేదని గుర్తుచేశారు సీఎం రేవంత్ రెడ్డి.

కాంగ్రెస్ పార్టీ దేశంలో మైనార్టీలకు ముఖ్యమంత్రులుగా, మంత్రులుగా అవకాశం కల్పించిందని తెలిపారు. మైనార్టీలో మోదీ పరివార్ తో ఉండాలో, గాంధీ పరివార్ తో నడవాలో ఆలోచించి నిర్ణయం తీసుకోవాలన్నారు. మహారాష్ట్రలో కాంగ్రెస్ అధికారంలోకి తీసుకొచ్చేందుకు మైనారిటీలు కృషి చేయాలని సూచించారు. అలాగే కాంగ్రెస్ తోనే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని తెలిపారు. మహారాష్ట్ర ఎన్నికల్లో మహావికాస్ అగాదీ కూటమిని అధికారంలోకి తీసుకొచ్చేందుకు మైనార్టీలు కృషి చేయాలని, మోదీని ఓడించి, రాహుల్ గాంధీని ప్రధానిగా చూసే వరకూ ఎవరూ విశ్రమించొద్దని పిలుపునిచ్చారు.

## ఇది ఉద్యోగం కాదు.. భావోద్వేగం..



-ఒక్కో చిక్కుముడి విప్పుతున్నాం
-పది నెలల్లో 50వేల ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ
-బాధ్యతలు చేపట్టిన ఎల్బీ స్టేడియంలోనే నియమాక పత్రాలు
-నిరుద్యోగుల కండ్లల్లో ఆనందం చూశాం
-నిరుద్యోగులు, విద్యార్థులతో మాట్లాడండి
-చదువుకుంటేనే గుర్తింపు వస్తుందని చెప్పండి
-ప్రభుత్వంపై విశ్వాసం, భరోసా కల్పించండి
-కాలుష్యం నుంచి హైదరాబాద్ సిటీనికి కాపాడుకుందాం
-త్వరలోనే ఎలక్ట్రిక్ వాహనాల పాలసీ తీసుకొస్తాం
-ఇప్పటి వరకూ బడి దొంగల్ని చూశాం
-అపోజిషన్ లీడర్ అసెంబ్లీకి రాకపోవటం విచిత్రం
-మీరు రాకుంటే తెలంగాణ జనం మర్చిపోతారు
-ఖైరతాబాద్‌లో ఏఎంవీఐలకు నియామక పత్రాల అందజేత
-ఉద్వేగంగా ప్రసంగించిన సీఎం రేవంత్‌రెడ్డి

హైదరాబాద్, నవంబర్ 11: ఇది ఉద్యోగం కాదు.. భావోద్వేగం.. తెలంగాణ ఆకాంక్షలను నెరవేరుస్తున్నాం.. అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్కో చిక్కుముడిని విప్పుకుంటూ ముందుకుపోతున్నాం.. ఈ పది నెలల కాలంలో 50వేల ప్రభుత్వ ఉద్యోగులు ఇచ్చాం. ఎక్కడైతే అధికార బాధ్యతలు చేపట్టామో అక్కడే ఉద్యోగులకు నియామక పత్రాలు అందించాం. ఎల్బీ నగర్ స్టేడియంలో జరిగిన కార్యక్రమంలో ఉద్యోగులు, వారి కుటుంబం కండ్లల్లో ఆనందం చూశాం.. ఇప్పటికైనా మీరు మీ గ్రామంలో నిరుద్యోగులకు, విద్యార్థులకు చెప్పండి.. చదువుకుంటేనే మేలు జరుగుతుంది.. ప్రభుత్వం భరోసా ఉంటుందని స్పష్టంగా చెప్పండి అని సీఎం రేవంత్ అన్నారు.

ఇప్పటి వరకూ బడి దొంగలను చూసాం.. కానీ, ఓ ప్రతిపక్ష నాయకుడు అసెంబ్లీకి రాని విచిత్ర పరిస్థితిని తెలంగాణలోనే చూస్తున్నాం.. మీరు లేకపోయినా ఏం బాధలేదు.. మీతో ప్రజలకేం పని లేదు.. తెలంగాణ సమాజం నిన్ను మరిచిపోయింది.. అని మాజీ సీఎం కేసీఆర్‌ను సీఎం రేవంత్ రెడ్డి ఎద్దేవా చేశారు. ఖైరతాబాద్‌లోని ఆర్టీఏ కార్యాలయంలో అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ పోస్టులకు ఎంపికైన ఉద్యోగులకు సోమవారం సీఎం రేవంత్ అపాయింట్ మెంట్ లెటర్లను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఈ పది నెలల్లో నిరుద్యోగులు ఉద్యోగాలు పొందారు, రైతులు రైతు రుణమాఫీతో రుణ విముక్తులయ్యారు. కానీ, మీ ఇంట్లో నలుగురు ఉద్యోగాలు కోల్పోయారు.. తప్ప తెలంగాణ ప్రజలు కోల్పోయిందేం లేదని విమర్శలు గుప్పించారు.

### పది నెలల్లో ఎన్నో చేశాం..

పది నెలల్లో ఏం కోల్పోయారో ప్రజలకు అర్థమైందని ఒకాయన మాట్లాడుతుండు అని సీఎం రేవంత్ అన్నారు. పది నెలల్లో రైతులు, నిరుద్యోగులను ఆదుకున్నాం, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందిస్తున్నాం.. కేసీఆర్ వాస్తు కోసం నచివాలయం, ప్రగతి భవన్ కట్టుకుండు కానీ.. రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మించలేదని ఎద్దేవ చేశారు. మా ప్రభుత్వం రాగానే 100 నియోజవర్గాల్లో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణానికి శ్రీకారం చుట్టాం.. 21వేల మంది టీచర్లు పదోన్నతులు పొందగలిగారు.. 35వేల మంది టీచర్ల బదిలీలు చేసిన ఘనత ఈ ప్రజా ప్రభుత్వానిది అన్నారు.

### లోపాలుంటే చెప్పండి.. సలహాలివ్వండి..

విద్యతోనే తెలంగాణ సమాజాన్ని నిర్మిస్తుందని నిరూపిస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. ఎన్ని అడ్డంకులు సృష్టించినా 563 గ్రూప్ ఉద్యోగాలకు విజయవంతంగా పరీక్షలు నిర్వహించాం. త్వరలో నియామకపత్రాలు అందించి.. తెలంగాణ పునర్నిర్మాణంలో వారిని భాగస్వాములను చేస్తాం అని ధీమా వ్యక్తం చేశారు. కోటి 5 లక్షల మంది మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణంతో లబ్ధి పొందారు. నష్టాల్లో కూరుకున్న ఆర్టీసీ లాభాల బాటలో పయనిస్తోంది, 49. 90 లక్షల కుటుంబాలు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వినియోగించుకుంటున్నారు. 500లకే మా ఆడబిడ్డలు వంటగ్యాస్ సిలిండర్ అందుకోగలుగుతున్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ లో 10 లక్షల వరకు ఉచిత వైద్యం అందుకో గలుగుతున్నారు. తెలంగాణ పునర్నిర్మాణంలో ఇవన్నీ చేసాం అని సీఎం వివరించారు. ఇప్పటికైనా మీలో మార్పు రావాలి.. ప్రభుత్వం చేసే మంచి పనులకు మద్దతు ఇవ్వండి.. లోపాలు ఉంటే సలహాలు ఇవ్వండి. అని ఉద్యమ నేత, తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ కు సీఎం రేవంత్ సూచించారు.

## ఆకట్టుకున్న భారత్ - ఇండోనేషియా గరుడ శక్తి విన్యాసాలు..!



న్యూఢిల్లీ, నవంబర్ 11: 'గరుడ శక్తి' పేరిట భారత్, ఇండోనేషియా ప్రత్యేక బలగాలు ఉమ్మడిగా ప్రదర్శిస్తున్న విన్యాసాలు ఆకట్టుకున్నాయి. ఇరు దేశాల మధ్య సైనిక సహకారం, అవగాహనే లక్ష్యంగా నవంబర్ 1న జకార్తాలో ప్రారంభమైన ఈ ప్రత్యేక దళాల విన్యాసాలు నవంబర్ 12 వరకు కొనసాగుతాయి. భారత్ నుంచి 25 మంది సిబ్బందితో కూడిన బృందం జకార్తాలోని సిజాంటుంగ్‌కు వెళ్లింది.

భారత ఆర్మీ తరఫున పారాచూట్ రెజిమెంట్ (స్పెషల్ ఫోర్సెస్) నుంచి సైనికులు ప్రాతినిధ్యం వహించగా.. ఇండోనేషియా నుంచి 40 మంది సైనిక సిబ్బందితో కూడిన ప్రత్యేక దళం కొపాసస్ ప్రాతినిధ్యం వహించింది.

'గరుడ శక్తి 24 'లో భాగంగా నిర్వహించిన ఈ విన్యాసాలు ఇరు దేశాలకు చెందిన ప్రత్యేక దళాల మధ్య పరస్పర అవగాహన, ద్వైపాక్షిక సహకారాన్ని పెంపొందించడమే లక్ష్యంగా కొనసాగుతున్నాయి.

ప్రత్యేక ఆపరేషన్లకు ప్రణాళిక, పర్యవేక్షణ, ప్రత్యేక దళాల నైపుణ్యాలను అభివృద్ధి చేయడం, ఆయుధాలు, పరికరాలు, ఆవిష్కరణలు, ఎత్తుగడలపై సమాచారాన్ని పంచుకోవడం వంటివి కీలకాంశాలుగా ఉన్నాయి. ఈ విన్యాసాల ద్వారా అటవీ ప్రాంతాల్లో సంయుక్త ఆపరేషన్లు చేపట్టడం, ఉగ్రవాదుల శిబిరాలపై దాడులు వంటి అంశాలపై ప్రత్యేక దళాల నైపుణ్యాలను మెరుగుపరుచుకోవడం, ఇరు సైన్యాల మధ్య సంబంధాలను బలోపేతం చేసుకోవడంతోపాటు ఉత్తమ అభ్యాసాలను పంచుకునే అవకాశం కలుగుతుంది.

## జర్నలిస్టులకు సీఎం రేవంత్ రెడ్డి షాక్.. ఐదేండ్ల తర్వాతనే ఇండ్ల స్థలాలు..!

హైదరాబాద్, నవంబర్ 11: తెలంగాణ జర్నలిస్టులకు సీఎం రేవంత్ రెడ్డి షాకిచ్చారు. జర్నలిస్టుల ందరికీ రేపోమాపో ఇండ్ల స్థలాలు ఇస్తామని ఊదరగొట్టిన రేవంత్ రెడ్డి.. జర్నలిస్టులకు హ్యాండిచ్చారు. ఇప్పట్లో ఇండ్ల స్థలాలు ఇవ్వమని, మళ్లీ అధికారంలోకి రాగానే జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇస్తామని రేవంత్ రెడ్డి చెప్పారు.

మేము అధికారంలోకి రాగానే జర్నలిస్టుల ఇళ్ళ స్థలాలను క్లియర్ చేశాం. మొదటి విడత జర్నలిస్టుల ఇళ్ళ పట్టాలు పంపిణీ చేశాం. మీకు సోషల్ రెస్పాన్స్ బులిటీ ఉండాలి. రెండో విడత కూడా ఇస్తాం. రెండో సారి అధికారంలోకి రాగానే అవి కూడా ఇస్తాం. జర్నలిస్టులకు నా విజ్ఞప్తి. మీరు కూడా తమ ప్రభుత్వానికి సహకరించాలని జర్నలిస్టులను రేవంత్ రెడ్డి కోరారు.

## సుప్రీంకోర్టు 51వ ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సంజీవ్ ఖన్నా ప్రమాణ స్వీకారం

న్యూ ఢిల్లీ నవంబర్ 11 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );: సుప్రీంకోర్టు 51వ ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సంజీవ్ ఖన్నా ప్రమాణ స్వీకారం చేశారు. సోమవారం ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో కొత్త ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సంజీవ్ ఖన్నాతో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రమాణ చేయించారు. వచ్చే ఏడాది మే 13 వరకు సీజేఐగా కొనసాగనున్నారు జస్టిస్ సంజీవ్ ఖన్నా.కాగా, ఎలక్టోరల్ బాండ్ల పథకాన్ని రద్దు చేయడం, ఆర్టికల్ 370 రద్దును సమర్థించడం వంటి పలు కీలకమైన సుప్రీంకోర్టు తీర్పుల్లో జస్టిస్ సంజీవ్ ఖన్నా భాగంగా ఉన్నారు. ఇప్పటివరకు సీజేఐగా ఉన్న జస్టిస్ ఆజ చంద్రచూడ్(65) పదవీకాలం ఆదివారంతో ముగిసింది. ఈ నేపథ్యంలో కొత్త సీజేఐగా జస్టిస్ సంజీవ్ ఖన్నా బాధ్యతలు చేపట్టారు.

## వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్‌పై దాడి



వికారాబాద్ నవంబర్ 11 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్‌పై దాడి జరిగింది. కలెక్టర్ తోపాటు పలువురు అధికారులను రాళ్లతో తరిమికొట్టారు. ఈ ఘటన దుద్యాల మండలంలోని లగచర్ల గ్రామంలో ఫార్మా కంపెనీపై అభిప్రాయ సేకరణకు కలెక్టర్ ప్రతీక్ జైన్,కొడంగల్ ఏరియా డెవలప్ మెంట్ అథారిటీ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి, పలువురు అధికారులు వెళ్లారు.ఫార్మా కంపెనీకి భూములు ఇవ్వాలంటూ రైతులను, గ్రామస్తులను కలెక్టర్, అధికారులు కోరారు. తాము భూములు ఇవ్వమంటూ ఒక్కసారిగా కలెక్టర్, అధికారులపై గ్రామస్తులు దాడికి పాల్పడ్డారు. దీంతో అక్కడి నుంచి వెళ్ళిపోతున్న కలెక్టర్, అధికారుల వాహనాలను వెంబడించి రాళ్లు, కర్రలతో దాడికి యత్నించారు. ఈ దాడిలో అధికారుల పలు వాహనాలు ధ్వంసమయ్యాయి. ఈ ఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. దీని అధికారులు ఎలా స్పందిస్తారో చూడాలి.

## ఐవోసీ రిఫైనరీలో భారీ పేలుడు.. ఎగసిపడిన పొగలు



అహ్మదాబాద్, నవంబర్ 11: ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఐవోసీఎల్)కు చెందిన రిఫైనరీలో భారీ పేలుడు సంభవించింది.

స్టోరేజీ ట్యాంక్ నుంచి దట్టంగా పొగలు వ్యాపించాయి. పలు కిలోమీటర్ల దూరం వరకు ఇవి కనిపించాయి. ఈ సమాచారం అందుకున్న వెంటనే ఫైర్ సిబ్బంది అక్కడకు చేరుకున్నారు. గుజరాత్‌లోని వడోదర జిల్లాలో ఈ సంఘటన జరిగింది.

సోమవారం సాయంత్రం 4 గంటలకు కోయాలిలోని ఐవోసీఎల్ ఆయిల్ రిఫైనరీ ఆవరణలో ఉన్న స్టోరేజీ ట్యాంక్‌లో పేలుడు జరిగింది. నల్లటి పొగలు దట్టంగా వెలువడ్డాయి. పలు కిలోమీటర్ల దూరం వరకు ఈ పొగలు కనిపించాయి.

కాగా, ఈ సమాచారం తెలిసిన వెంటనే పది ఫైర్ ఇంజిన్లతో అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకున్నారు. పేలుడు వల్ల చెలరేగిన మంటలను ఆర్పివేశారు. ఈ సంఘటనలో ఎలాంటి ప్రాణ నష్టం జరుగలేదని అధికారులు తెలిపారు. పేలుడు ఎలా జరిగిందన్న దానిపై దర్యాప్తు చేస్తున్నారు. జరిగిన నష్టాన్ని అంచనా వేస్తున్నారు.

## ఆరాంఘర్‌లో భారీ అగ్ని ప్రమాదం

హైదరాబాద్ నవంబర్ 11 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );రంగారెడ్డి జిల్లా ఆరాంఘర్‌లో భారీ అగ్ని ప్రమాదం జరిగింది. అత్తాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎంఎం పహాడీ, ఆరాంఘర్ లో రెండు ప్రాంతాల్లో ఒకేసారి అగ్నిప్రమాదం సంభవించింది. స్క్రాప్ గోదాంలో ఒకసారిగా మంటలు చెలరేగడంతో స్థానికులు భయాందోళనతో దూరంగా పరుగులు తీశారు. అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. దీంతో వెంటనే సంఘటనాస్థలానికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది.. 2 ఫైర్ ఇంజిన్‌ల సహాయంతో మంటలను అదుపు చేశారు. షార్ట్ సర్క్యూట్ కారణంగా ప్రమాదం జరిగిందని పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామని పోలీసులు తెలిపారు.

## మణిపూర్‌లో భారీ ఎన్ కౌంటర్.. 11మంది కుకీ తీవ్రవాదుల హతం

న్యూఢిల్లీ, నవంబర్ 11:మణిపూర్ లో భారీ ఎన్ కౌంటర్ జరిగింది.

ఈ ఎన్ కౌంటర్ లో 11మంది కుకీ తీవ్రవాదులు హతమయ్యారు. భద్రతా బలగాలపై తీవ్రవాదులు దాడికి పాల్పడ్డారు. జీర్ బమ్ జిల్లాలో పోలీస్ స్టేషన్ పై తీవ్రవాదులు దాడికి పాల్పడ్డారు. భారీగా ఆయుధాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.

## రైతు సంక్షేమమే ప్రభుత్వ సంకల్పం: మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

– 27రోజుల్లో రూ. 18వేల కోట్ల రుణమాఫీ:మంత్రి
– విద్య, వైద్యానికి పెద్దపీట:మంత్రి
– చిన్న వెంకటగిరి గ్రామంలో సిసి రోడ్లు, డ్రెయిన్ల పనులకు శంఖుస్థాపన,
– లబ్దిదారులకు కళ్యాణలక్ష్మి/షాదీముబారక్ చెక్కుల పంపిణీ చేసిన మంత్రి



ఖమ్మం, నవంబర్ 11: (నేటినిజం ప్రతినిధి): రాష్ట్ర ప్రభుత్వం రైతు కళ్ళల్లో ఆనందం చూడడానికి, రైతు సంక్షేమానికి చిత్తశుద్ధితో పనిచేస్తుందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. సోమవారం మంత్రి ఖమ్మం రూరల్ మండలం చిన్నవెంకటగిరి గ్రామంలో పర్యటించి అభివృద్ధి పనులకు శంఖుస్థాపన, లబ్దిదారులకు కళ్యాణాలక్ష్మి/షాదీముబారక్ చెక్కుల పంపిణీ చేశారు. మంత్రి ఈ సందర్భంగా చిన్నవెంకటగిరి గ్రామం ఎస్సి/బిసి కాలనీలో రూ. 13లక్షల వ్యయంతో,ప్రాథమిక పాఠశాల వద్ద రూ. 21లక్షల వ్యయంతో చేపట్టనున్న సిసి రోడ్, డ్రెయిన్ల నిర్మాణ పనులకు శంఖుస్థాపన చేశారు. ఖమ్మం రూరల్ మండలానికి చెందిన 37మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి/షాదీముబారక్ చెక్కుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ...రైతు కళ్ళల్లో ఆనందానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.2 లక్షల రుణమాఫీ చేపట్టిందని, 27 రోజుల్లోనే రూ. 18వేల కోట్ల రుణమాఫీ చేసిందని, ఇంకా13వేల కోట్ల రుణమాఫీ డిశంబర్ మాసంలోగా పూర్తి చేస్తుందని అన్నారు. గతంలో ఇందిరమ్మ ప్రభుత్వం 19,36,000 ఇండ్లు కడితే, ఇప్పుడు మొదటి విడతగా 4,50,000ఇందిరమ్మ ఇళ్ళు ఇస్తుందని, రాబోయే 4సంవత్సరాల్లో 20లక్షల ఇండ్ల లక్ష్యంగా అందిస్తుందని అన్నారు. ప్రభుత్వం విద్య, వైద్యానికి పెద్దపీట వేస్తుందని,పేదోడి పిల్లవాడికి మంచి విద్య అందేట్లు అనేక సంస్కరణలు చేపట్టిందని, అమ్మ ఆదర్శ పాఠశాల కార్యక్రమం క్రింద రూ. 657కోట్లు ఖర్చు పెట్టి, పాఠశాలల్లో మౌళిక సదుపాయాల కల్పన చేసిందని అన్నారు. పూర్తి పారదర్శకంగా 40వేల మందికి ప్రమోషన్లు, బదిలీలు చేపట్టిందని, మెగా డిఎస్సి ద్వారా 11వేల 56 టీచర్ ఉద్యోగాల నియామకం చేసిందని మంత్రి అన్నారు. 40శాతం మేర మెస్ చార్జీలు పెంచిందని, కాస్మెటిక్ చార్జీలు పెంపుదల చేసిందని మంత్రి తెలిపారు. ఈ రేస్ కార్లలో అవకతవకలు జరిగాయని ప్రభుత్వం గుర్తించి, చట్ట ప్రకారం ప్రజాప్రతినిధిని ప్రశ్నించుటకు గవర్నర్ అనుమతికి 13 రోజుల క్రిందట లేఖ వ్రాసామని, ఇంకనూ బదులు రాలేదని మంత్రి అన్నారు. గత ప్రభుత్వం ప్రజా ధనాన్ని పెద్ద ఎత్తున దుర్వినియోగం చేసిందని, అవినీతి జరిగిన ప్రతిచోటా చట్ట ప్రకారం చర్యలు ఉంటాయని,దోషులు తప్పించుకోలేరని మంత్రి అన్నారు.

ఈ కార్యక్రమంలో ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, ఖమ్మం రూరల్ ఏసీపీ తిరుపతి రెడ్డి, ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రూ.43,402 కోట్లతో వ్యవసాయ బడ్జెట్ ను ప్రవేశ పెట్టిన అచ్చెన్నాయుడు



అమరావతి, నవంబర్ 11:ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ మంత్రి అచ్చెన్నాయుడు అసెంబ్లీలో రూ.43,402 కోట్లతో వ్యవసాయ బడ్జెట్ ను అసెంబ్లీలో ప్రవేశ పెట్టారు .

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ. ఆరుగాలం ఇంటిల్లిపాది శ్రమించి ఈ ప్రపంచానికి అన్నం పెడుతున్న రైతన్నకు మనసావాచా కర్మణా శిరస్సు వంచి పాదాభివందనం తెలియజేసుకుంటున్నా' అంటూ ప్రారంభించారు

రైతులపై ప్రముఖ కవి గుర్రం జాషువా రాసిన.. "వాని రెక్కల కష్టంబు లేని నాడు సస్య రమ పండి పులకింప సంశయించు వాడు చెమటోడ్చి ప్రపంచమునకు భోజనము పెట్టువానికి భుక్తి లేదు.." అన్న కవితను మంత్రి చదివి వినిపించారు.

రైతులకు ఈ పరిస్థితి మారాలని, రైతే రాజు కావాలని నిరంతరం ఆలోచించే, అందుకోసం నిరంతరం ప్రయత్నించే వ్యక్తి మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని అచ్చెన్నాయుడు చెప్పారు. అయితే, గత ప్రభుత్వం మాత్రం రాష్ట్రానికి వెన్నెముక వంటి వ్యవసాయాన్ని గాలికి వదిలేసిందన్నారు. రాష్ట్ర జనాభాలో 62 శాతం వ్యవసాయ అనుబంధ రంగాలపైనే ఆధారపడిందని చెప్పారు.

రాష్ట్రంలో వ్యవసాయ రంగాన్ని తిరిగి గాడిలో పెట్టడానికి, రైతు సంక్షేమం కోసం తమ ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. ఇందులో భాగంగా వ్యవసాయ బడ్జెట్ లో పకృతి వ్యవసాయానికి, సాంకేతికతకు ప్రాధాన్యం కల్పించామని చెప్పారు. రిమోట్ సెన్సింగ్ సాంకేతికత ఉపయోగించి భూసార పరీక్షలు చేపట్టనున్నామని మంత్రి వివరించారు.

ప్రాథమిక పరపతి సంఘాల ద్వారా రాయితీపై ఎరువుల పంపిణీ చేపట్టామని మంత్రి పేర్కొన్నారు.

కేటాయింపులు..అన్నదాత సుఖీభవ- రూ.4,500 కోట్లు

ప్రకృతి వ్యవసాయం - రూ.422.96 కోట్లు
భూసార పరీక్షలకు - రూ.38.88 కోట్లు
పంటల బీమా - రూ.1,023 కోట్లు
వ్యవసాయ యాంత్రీకరణ - రూ.187.68 కోట్లు
రాయితీ విత్తనాలకు - రూ.240 కోట్లు
ఎరువుల సరఫరా - రూ.40 కోట్లు
పొలం పిలుస్తోంది - రూ.11.31 కోట్లు
డిజిటల్ వ్యవసాయం - రూ.44.77 కోట్లు
వడ్డీ లేని రుణాలకు- రూ.628 కోట్లు
రైతు సేవా కేంద్రాలకు - రూ.26.92 కోట్లు
ఇంటిగ్రేటెడ్ అగ్రి ల్యాబ్స్ - రూ.44.03 కోట్లు

# కలెక్టర్ కారుపై రాళ్లతో దాడి చేసిన రైతులు



హైదరాబాద్, నవంబర్ 11:వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ కారుపై లగచర్ల గ్రామస్థులు రాళ్లు విసిరారు. ఫార్మా విలేజ్ కోసం భూములు ఇచ్చే రైతులతో చర్చించేందుకు స్థానిక తహసీల్దారుతో కలిసి కలెక్టర్ ఆ గ్రామానికి వచ్చారు. ఈ సమయంలో రైతులు వారి కారుపై రాళ్లతో దాడి చేశారు. ఫార్మా విలేజ్ భూసేకరణలో భాగంగా రైతులతో చర్చించేందుకు వారు వచ్చారు.

లగచర్ల గ్రామానికి రెండు కిలో మీటర్ల దూరంలో అధికారులు గ్రామ సభను పెట్టారు. గ్రామసభ వద్ద భారీగా పోలీసులను మోహరించారు. ఊరి బయట చర్చలకు ఏర్పాట్లు చేయడంపై రైతులు అభ్యంతరం వ్యక్తం చేశారు. కలెక్టర్‌తో చర్చకు గ్రామం వెలుపల ఏర్పాటు చేసిన గ్రామసభకు రైతులు గైర్హాజరయ్యారు.గ్రామసభ వద్ద ఇద్దరు రైతులు అభ్యంతరం వ్యక్తం చేశారు. దీంతో కలెక్టర్ గ్రామానికి వెళ్లారు. కలెక్టర్ గ్రామానికి రాగానే రైతులు ఆయనకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కలెక్టర్ ప్రతీక్ జైన్ వెనక్కి వెళ్లాలని కారుపై రాళ్లు విసిరారు. దీంతో కారు అద్దాలు పగిలాయి.

# పచ్చని పొలాల్లో ఫార్మా చిచ్చు-హరీశ్ రావు

## -రేవంత్ రెడ్డి కిసాన్ హటావో
## -వికారాబాద్ ఘటనపై హరీశ్‌రావు ఆగ్రహం
## -పిచ్చోడి చేతిలో రాయిలా రేవంత్ పాలన

హైదరాబాద్, నవంబర్ 11: గరీబీ హటావో అని ఇందిరా గాంధీ పిలుపునిస్తే.. ఫార్మా సిటీ పేరుతో పచ్చని పంట పొలాల నుంచి కిసాన్ హటావో అని రేవంత్ రెడ్డి పిలుపునిస్తున్నాడని మాజీ మంత్రి హరీశ్ రావు ఫైర్ అయ్యారు. వికారాబాద్ జిల్లా ఫార్మా విలేజ్ ఘటన పట్ల ఆయన ఘాటుగా స్పందించారు. రేవంత్ పాలన పిచ్చోడి చేతిలో రాయిలా తయారైందని మండిపడ్డారు. ఈరోజు ఆ రాయి ముఖ్యమంత్రి సొంత జిల్లా అయిన వికారాబాద్ రైతన్నల నెత్తిన పడింది. అందుకే రైతులు రేవంత్ మీద ఉన్న కోపాన్ని జిల్లా కలెక్టర్, ప్రభుత్వ అధికారుల మీద చూపుతు న్నారని తెలిపారు.

రేవంత్ చేస్తున్న అసమర్థ పాలనకు ఐఏఎస్‌లు, ప్రభుత్వ అధికారులు ప్రజాగ్రహానికి గురవుతున్నారు. ఫార్మా సిటీ కోసం నాడు కేసీఆర్ హైదరాబాద్ దగ్గరగా, కాలుష్యం లేకుండా, జీరో వ్యర్థాలతో 15వేల ఎకరాలు సేకరించి సిద్ధం చేసిండు. పర్యావరణం, అటవీ సహా అన్ని రకాల అనుమతులు వచ్చినా దాన్ని పక్కన బెట్టి పచ్చటి పొలాల్లో రేవంత్ ఫార్మా చిచ్చు పెడుతున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. జహీరాబాద్ న్యాల్కల్ మండలంలోనూ దాదాపు ఇదే పరిస్థితి నెలకొందని గుర్తు చేశారు.

రియల్ ఎస్టేట్ దందా కోసమే..

ఫార్మా సిటీ కోసం సేకరించిన భూమిని తన రియల్ ఎస్టేట్ దందా కోసం వినియోగించే కుట్రతో ఈ సమస్య మొదలైందని ఆరోపించారు. నీ మీద, నీ పాలన మీద తిరగబడని వర్గం ఏదైనా ఉందా రేవంత్ రెడ్డి ఇప్పటికైనా పిచ్చి పనులు మాని పరిపాలన మీద దృష్టి పెట్టాలని హితవు పలికారు. పచ్చని పొలాల్లో ఫార్మా కంపెనీ ఏర్పాటు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని బీఆర్ఎస్ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నామన్నారు.

కాగా, సీఎం రేవంత్ రెడ్డి ఇలాకాలో ఫార్మా విలేజ్‌కు వ్యతిరేకంగా రైతులు ఆందోళనలు చేపట్టారు. వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ కారుపై గ్రామస్తులు రాళ్లతో దాడి చేశారు. ఫార్మా విలేజ్ భూసేకరణపై చర్చించేందుకు కలెక్టర్, తహశీల్దార్ లగచర్ల గ్రామానికి వెళ్లారు. అయితే ఊరికి 2కి.మీ. దూరంలో గ్రామసభ ఏర్పాటు చేయడంపై గ్రామస్తులు నిరసన తెలిపారు. కలెక్టర్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.






# తెలంగాణలో పోలీస్ శాఖ ఒక్కటే పని చేస్తున్నది! :

## -ఎమ్మెల్యే జగదీస్ రెడ్డి

సూర్యపేట, నవంబర్ 11:రాష్ట్రంలో సంవత్సర కాలంలోనే పరిస్థితులు అన్నీ తారుమారు అయ్యాయి. అభివృద్ధి ఆగిపోయి ప్రభుత్వ శాఖలు పడకేశాయని ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి విమర్శించారు. సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఆయన మీడియాతో మాట్లాడారు. తెలంగాణలో పోలీస్ శాఖ ఒక్కటే ప్రశ్నించే గొంతులను అణిచివేసేందుకు పని చేస్తుందన్నారు. స్కూళ్లలో పిల్లలు చనిపోతున్నారని, దవాఖానల్లో మందులు అందుబాటులో లేక డాక్టర్లు బయట నుంచి తెచ్చి వైద్యం చేస్తున్నారన్నారు.

రాష్ట్రంలో కట్టించే శాఖ జాడలేదు కానీ కూలగొట్టే శాఖ మాత్రం ఉందని ఎద్దేవా చేశారు. నల్లగొండలో సినిమా సెట్టింగ్ కన్నా అధ్వానంగా పత్తి కొనుగోలు కేంద్రాన్ని వ్యవసాయ శాఖ మంత్రి ప్రారంభించినట్లు ఫొటోలకు ఫోజు ఇచ్చారు. కానీ, నేటి వరకు కొనుగోలు జరగడం లేదు. వడ్లు, పత్తి కొనుగోలు చేయకపోవడం వెనుక పెద్ద కుట్ర దాగి ఉందన్నారు. వందల కోట్ల కుంభకోణం ఉందని, అది బయట పెడతామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రంగంలోకి దిగి కొనుగోలు జరపాలని డిమాండ్ చేశారు.

వికారాబాద్‌లో అధికారులపై ప్రజలు దాడి చేయడం ప్రభుత్వ పరిపాలన విధానానికి నిదర్శనమన్నారు.

మోసపూరిత మాటలను ప్రజలు ప్రశ్నిస్తున్నారని వారిని భయపెట్టేందుకే ప్రభుత్వం ప్రయత్నిస్తుందని విమర్శించారు. రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రి హోదాను దిగజార్చారు. సోయ లేకుండా మాట్లాడుతూ మంత్రులు వారి నైజం బయట పెట్టుకుంటున్నారు. ముఖ్యమంత్రి, మంత్రులు మాట్లాడుతున్న మాటలను ప్రజలు గమనిస్తున్నారని, మూసీ నీళ్లతో వాళ్ల నోర్లు బాగు చేసుకోవాలన్నారు. ఒళ్లు దగ్గర పెట్టుకుని మాట్లాడితే బాగుంటుందన్నారు.

# మహారాష్ట్రలో ఎన్నికల వేళ.. బార్డర్ లో భారీ బందోబస్తు

ఆదిలాబాద్, నవంబర్ 11: మహారాష్ట్రలో ఎన్నికల సందడి మొదలైంది. ఈ క్రమంలో మంచిర్యాల జిల్లా చెన్నూరు నియోజకవర్గం కోటపెల్లి సరిహద్దు వంతెన వద్ద చెన్నూరు రూరల్ సీఐ సుధాకర్ భారీ పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు.

మహారాష్ట్ర, ఛత్తీస్ ఘడ్, జాతీయ రహదారి గుండా తెలంగాణ ప్రాంతానికి వేల సంఖ్యల్లో వాహనాల ద్వారా రాకపోకలు సాగిస్తుంటారు. ఎన్నికల నేపథ్యంలో వాహన చోదకులను గోదావరి చెక్ పోస్టు వద్ద పోలీసులు వాహనాలను తనిఖీ చేసి పంపిస్తున్నారు.

# గిరిజన మహిళను పెళ్లి చేసుకుంటే.. భూ బదలాయింపు ఉండదు: కేంద్ర మంత్రి అమిత్ షా

న్యూఢిల్లీ, నవంబర్ 11: జార్ఖండ్‌కు చెందిన గిరిజన మహిళను ఎవరైనా చొరబాటుదారులు పెళ్లి చేసుకుంటే, వాళ్లకు పట్టా భూములను ఇవ్వబోమని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా తెలిపారు. సెరైకేలాలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల ప్రచార సభలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.. ఒకవేళ బీజేపీ అధికారంలోకి వస్తే, చొరబాటుదారులకు భూమి బదలాయింపును నిలిపివేసే చట్టాన్ని రూపొందించనున్నట్లు చెప్పారు. బంగ్లాదేశ్ నుంచి వలస వస్తున్న వారిని చొరబాటుదారులు భావిస్తే మంత్రి ఆ వ్యాఖ్యలు చేసినట్లు తెలుస్తోంది.

మన కూతుళ్లను పెళ్లి చేసుకున్న చొరబాటుదారులు మన భూమిని లాక్కుంటున్నారని, గిరిజన మహిళను పెళ్లి చేసుకుంటే జరిగే భూ బదలాయింపు ప్రక్రియను అడ్డుకునేందుకు చట్టాన్ని తేనున్నట్లు చెప్పారు. చొరబాటుదారుల్ని గుర్తించేందుకు ఓ కమిటీని ఏర్పాటు చేస్తామని, ఆ చొరబాటుదారుల నుంచి భూమిని తిరిగి లాక్కుంటామని మంత్రి పేర్కొన్నారు. బంగ్లాదేశీ చొరబాటుదారులకు జేఎంఎం, కాంగ్రెస్, ఆర్జేడీ మద్దతు నిలుస్తున్నాయని ఇటీవల ప్రధాని మోదీ కూడా తన ప్రసంగంలో ఆరోపించారు.

# నవంబరు 12న హైదరాబాద్ లో పింఛను, పింఛనుదారుల సంక్షేమ విభాగం కార్యదర్శి శ్రీ వి.శ్రీనివాస్ సమీక్ష

హైదరాబాద్, నవంబర్ 11:పింఛనుదారులు డిజిటల్ మాధ్యమాన్ని ఉపయోగించుకుని డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ల (డీఎల్ సీ)లను దాఖలు చేసేందుకు దేశవ్యాప్తంగా 'డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ (డీఎల్ సీ) కాంపెయిన్ 3.0'ను పింఛను, పింఛనుదారుల సంక్షేమ విభాగం (డీఓపీపీడబ్ల్యూ) నిర్వహిస్తోంది.

పింఛనుదారులు జీవించి ఉన్నట్లుగా ప్రమాణ పత్రాన్ని దాఖలు చేయడానికి డిజిటల్ మాధ్యమాన్ని ఉపయోగించుకునే వీలు ఉండాలని ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ సూచించిన మేరకు 'జీవన్ ప్రమాణ్'ను అమలులోకి తెచ్చిన సంగతి తెలిసిందే.

డీఎల్ సీ కాంపెయిన్ 3.0ను ఈ సంవత్సరంలో నవంబరు 1 నుంచి నవంబరు 30 వరకు మన దేశంలో 800 నగరాలు, పట్టణాల్లో నిర్వహించనున్నారు. ఈ ప్రచార ఉద్యమంలో కేంద్ర ప్రభుత్వ, రాష్ట్ర ప్రభుత్వాల, ఉద్యోగ భవిష్య నిధి సంస్థ (ఈపీఎఫ్ఓ), స్వతంత్ర ప్రతిపత్తి సంస్థల పింఛనుదారులంతా వారి డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్లను పింఛను అందిస్తున్న బ్యాంకుల్లోగానీ లేదా ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంకు (ఐపీపీబీ)లో గాని సమర్పించవచ్చును.

ఆదాయపు పన్ను చట్టం, 1961 ప్రకారం 80 ఏళ్లు లేదా అంతకు మించిన వయస్సు కలిగిన సూపర్ సీనియర్ పెన్షనర్లు వారి ఇంట్లో నుంచే డీఎల్ సీని సమర్పించేందుకు అవకాశం ఉంది. వారికి ఇంటి వద్దే సేవల్ని అందించాలని ప్రభుత్వం భావిస్తోంది. ప్రస్తుతం పింఛనుదారులకు పింఛనును అందజేస్తున్న అన్ని బ్యాంకులు, సీజీడీఏ, ఐపీపీబీ, యూఐడీఏఐ.. డీఎల్ సీ ప్రచార ఉద్యమాన్ని దేశం అంతటా అమలుపరచడానికి కలిసికట్టుగా ముందుకు వచ్చి కృషి చేయనున్నాయి.

ప్రచార ఉద్యమంలో భాగంగా, డీఎల్ సీ మెగా శిబిరాన్ని రక్షణ మంత్రిత్వ శాఖలోని సీజీడీఏ సమన్వయంతో హైదరాబాద్ లో ఏర్పాటు చేస్తున్నారు. ఈ డీఎల్ సీ ప్రచార ఉద్యమ పురోగతి క్రమాన్ని సమీక్షించడానికి కార్యదర్శి (పింఛనులు) శ్రీ వి. శ్రీనివాస్ అధ్యక్షతన పింఛను, పింఛనుదారుల సంక్షేమ విభాగానికి (డీఓపీపీడబ్ల్యూ) చెందిన బృందం ఈ నెల 12న హైదరాబాదుకు రానుంది. ఈ సందర్భంగా రక్షణ శాఖ అధికారులు, బ్యాంకుల అధికారులు, పింఛనుదారులు, నవోదైన పెన్షనర్ల సంఘాల ప్రతినిధులు అంటే, జనరల్ ఆఫీసెస్ పెన్షనర్స్ అసోసియేషన్ (హైదరాబాద్, తెలంగాణ), ఐఎస్ఆర్ఓ రిటైర్డ్ ఎంప్లాయీస్ ఫోరమ్ (ఐఆర్ఈఎఫ్.. హైదరాబాద్, తెలంగాణ), ఆల్ ఇండియా రిటైర్డ్ రైల్వేమెన్స్ ఫెడరేషన్ (సికిందరాబాద్, తెలంగాణ)ల ప్రతినిధులతో ముఖాముఖి సమావేశం కూడా ఉంటుంది.

పింఛనుదారులు ఆధార్ వివరాలను సరి చేయడానికీ, ఇందుకు అవసరమైన సహాయాన్ని అందించేందుకు, సాంకేతిక సమస్యలు ఎదురైతే వాటిని చక్కదిద్దడానికి యూఐడీఏఐకి అధికారులు కూడాఈ శిబిరంలో పాలుపంచుకోనుంది.

ఈ కార్యక్రమానికి సీజీడీఏ, కమాండెంట్ ఎమ్ సీఈఎమ్ఈ, ఈఎమ్ఈ సేనాదళాల కల్నల్ కమాండెంట్ లతో పాటు టీఏఎస్ఏకు చెందిన జనరల్ ఆఫీసర్ కమాండింగ్ వంటి రక్షణ శాఖ కు సంబంధించిన ఉన్నతాధికారులు కూడా వచ్చి, పింఛనుదారులతో మాట్లాడనున్నారు.

డీఎల్ సీ దాఖలుకు ప్రవేశపెట్టిన ముఖ ప్రమాణీకరణ (ఫేస్ ఆథెంటికేషన్) ను ఉపయోగించుకొనే పద్ధతిని మారుమూల ప్రాంతాలలోని పింఛనుదారులకు కూడా అందుబాటులోకి తీసుకు పోయి, ఆ పద్ధతిని వారు అర్థం చేసుకొని వారి ఇళ్ల నుంచే అనుసరించేలా చేయడానికే ఈ ప్రచార ఉద్యమాన్ని తలపెట్టారు. డిజిటల్ పద్ధతులను ఉపయోగించుకొంటే, పింఛనుదారులు వారి లైఫ్ సర్టిఫికెట్లను ఏ సమయంలో అయినా, ఎక్కడ నుంచి అయినా సరే దాఖలు చేయగలుగుతారు. ఇది పింఛనుదారులకు, మరీ ముఖ్యంగా వయస్సు మీద పడ్డ వాళ్లకు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికీ, దివ్యాంగ పింఛనుదారులకు ఇది ఉపయోగపడుతుంది.

ఈ తరహా శిబిరాలను తెలంగాణలోని 35 నగరాలు, జిల్లాల్లో మొత్తం 60 చోట్ల నిర్వహించే అవకాశం ఉంది. దాదాపు 50 మంది ఉన్నత స్థాయి అధికారులు తెలంగాణ నిర్వహిస్తున్న ప్రచార ఉద్యమంలో పాల్గొంటున్నారు. తెలంగాణలో 80,000 మందికి పైగా పింఛనుదారులు బ్యాంకుల నుంచి పింఛనును అందుకొంటున్నారు. సీజీడీఏ తన వంతుగా తెలంగాణలోను, ఆంధ్ర ప్రదేశ్ లోను వివిధ స్థానాలలో 73,000 మందికి పైగా పింఛనుదారుల కోసం ఎస్‌పీఏఆర్ఎస్ హెచ్ ('స్పర్శ్') పేరిట ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నది.

ఈ ప్రచార ఉద్యమాన్ని దేశమంతటా విజయవంతం చేయడానికి పింఛను మరియు పింఛనుదారుల సంక్షేమ విభాగం అన్ని ప్రయత్నాలూ చేస్తోంది.

# భయం వద్దు.. ధైర్యంగా ఉండాలి.. రామగుండం సీపీ శ్రీనివాస్

కరీంనగర్, నవంబర్ 11: మహిళలు, విద్యార్థినులకు ఎలాంటి భయం వద్దని.. ధైర్యంగా ఉండాలని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ భరోసా ఇచ్చారు. సోమవారం రామగుండం కమిషనరేట్ పోలీసు కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ఉమెన్ సేఫ్టీ వింగ్ వారిచే రామగుండం పోలీస్ కమిషనరేట్ షీ టీ-మ్ విభాగానికి జారీ చేయబడిన టీ-జింగ్, ర్యాగింగ్, వర్క్ ప్లేస్ హరస్మెంట్, సోషల్ మీడియా హరస్మెంట్, తల్లితండ్రులు పిల్లలపై దృష్టి అవగాహన సంబందించిన పోస్టర్లను రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ ఇతర అధికారులు, షీ టీ-మ్ సిబ్బంది తో కలిసి ఆవిష్కరించారు.



ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ ఎవరైనా మిమ్మల్ని ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, వాట్సాప్, స్నాప్ చాట్, టెలిగ్రామ్ లాంటి సామాజిక మాధ్యమాల ద్వారా వేధింపులకు, లైంగిక వేధింపులకు గురిచేసినా, మిమ్మల్ని బ్లాక్ మెయిల్ చేసినా, మీరు పని చేస్తున్న ప్రదేశంలో ఎవరైనా మీ వ్యక్తిగత స్వేచ్ఛకు భంగం కలిగించినా వెంటనే షీటిమ్స్ వారిని సంప్రదించాలని సూచించారు. మీరు పని చేసే ప్రదేశాలలో స్వేచ్ఛగా, సురక్షితంగా పనిచేయడం ఒక మహిళ హక్కు అన్నారు. పిల్లల విద్యార్థినిల యువతుల, మహిళల రక్షణ ప్రధాన లక్ష్యం అని మీరు ఎవరివలనైనా ఇబ్బందికి గురైతే భయపడవద్దని, ధైర్యంగా ఉండాలన్నారు.ఎలాంటి సమస్య వచ్చినా వెంటనే డయల్ 100, స్థానిక పోలీస్ అధికారులను, రామగుండం పోలీస్ కమిషనరేట్ షీ టీ-మ్స్ వాట్సాప్ 6303923700, ఫేస్‌బుక్, షీ టీమ్ రామగుండం ట్విట్టర్, షీటీమ్ ఆంఎండీ ఇన్‌స్టాగ్రామ్‌ల ద్వారా సంప్రదించాలన్నారు. మీ రక్షణ కోసమే మేమున్నామని అభయమిచ్చారు. అలాగే తల్లిదండ్రులు రోజు కాసేపు మీ పిల్లలతో మాట్లాడాలని, సరదాగా సమయం కేటాయించాలని, సమాజంలోని మంచి చెడుల గురించి అర్థమయ్యేలా వారికి వివరించాల్సిన అవసరం ఉందన్నారు. పిల్లలకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్‌ల గురించి పూర్తి అవగాహన కల్పించాలని సూచించారు. ఈకార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి. రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసిపి రాఘవేంద్రరావు, మంచిర్యాల జోన్ సిటీ ఇన్‌చార్జి ఎస్ఐ హైమ, పెద్దపెల్లి మంచిర్యాల జోన్ పరిధి షీ టీమ్ సిబ్బంది పాల్గొన్నారు.

# సర్వేలో అడుగుతున్న ప్రశ్నలకు జనం భయపడుతున్నారు : ఎమ్మెల్యే తలసాని

హైదరాబాద్, నవంబర్ 11 :రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కుల గణన సర్వే తీవ్ర విమర్శలు ఎదుర్కొంటోందని, ప్రభుత్వం కూడా అబాసు పాలవుతుందని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ విమర్శించారు. సోమవారం ఆయన బన్సీలాల్ పేట డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కులాల వారీగా జనాభాను గుర్తించేందుకు చేపట్టిన కుల గణన సర్వేకు 75 అంశాలతో కూడిన ప్రొఫార్మా ఎందుకని ప్రశ్నించారు. సర్వే కోసం వెళ్లే ఎన్యుమరేటర్లు సైతం ప్రజల నుంచి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని గుర్తు చేశారు.




సర్వేలో అడుగుతున్న వివరాలను చూసి ప్రజలు అవాక్కు అవుతున్నారని చెప్పారు. ఈ సర్వే వల్ల ఎలాంటి ఉపయోగం ఉండబోదని, కేవలం కాలయాపన, ప్రజలను మభ్య పెట్టేందుకే సర్వే చేపట్టినట్లు ఉందని విమర్శించారు. పొంతనలేని సమాచారం అడుగుతుండటం పట్ల ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ సర్వేను వ్యతిరేకిస్తున్నారని వివరించారు. నాడు కేసీఆర్ ఆధ్వర్యంలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఒక్క రోజులోనే సమగ్ర కుటుంబ సర్వేను నిర్వహించిన విషయాన్ని గుర్తు చేశారు. సర్వే పూర్తి కాకుండా, బీసీ రిజర్వేషన్‌లు తేల్చకుండా సర్పంచ్ ఎన్నికలపై ఎలా ప్రకటన చేస్తారని ప్రశ్నించారు.

# అసెంబ్లీ మీద అలగడానికి కాదు ప్రజలు ఓటేసి గెలిపించింది.. వైఎస్ జగన్‌కు షర్మిల చురకలు

హైదరాబాద్, నవంబర్ 11: అత్త మీద కోపం దుత్త మీద చూపించినట్లుగా వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తీరు ఉందని ఏపీ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల విమర్శించారు. అసెంబ్లీ మీద అలగడానికో.. మైకు ఇస్తేనే పోతానని మారం చేయడానికో కాదు ప్రజలు ఓట్లేసిందని మండిపడ్డారు. ఇంట్లో కూర్చొని సొంత మైకుల్లో మాట్లాడేందుకు కాదు మిమ్మల్ని ఎమ్మెల్యేగా గెలిపించిందని స్పష్టం చేశారు. మీ స్వయం కృతాపరాధం మిమ్మల్ని ప్రతిపక్ష హోదాకి దూరం చేస్తే.. ఆ హోదా ఇస్తేనే అసెంబ్లీలో అడుగు పెడతాననడం మీ అవివేకానికి, అజ్ఞానానికి నిదర్శనమి జగన్‌ను దుయ్యబట్టారు. అసెంబ్లీ అనేది ప్రజాస్వామ్య దేవాలయమని.. ప్రజల పట్ల, ప్రజా సమస్యల పట్ల అధికార పక్షాన్ని నిలదీసేందుకు ప్రజలు ఇచ్చిన గొప్ప అవకాశమని తెలిపారు.కూటమి ప్రభుత్వంపైనా వైఎస్ షర్మిల విరుచుకుపడ్డారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలకు దిక్కులేదని.. మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలు అమలుకు నోచుకోలేదని విమర్శించారు. రాష్ట్రంలో శాంతి భద్రతలకు విఘాతం కలుగుతోందని తెలిపారు. మహిళలపై దాడులు ఆగడం లేదన్నారు. ఇసుక మాఫియా రాజ్యమేలుతోందన్నారు. బెల్టు షాపుల దందాను అరికట్టలేదని.. 5 నెలలైనా ఒక్క ఉద్యోగం భర్తీ కాలేదని చెప్పారు. రోజు రోజుకు నిరుద్యోగం పెరుగుతోందని అన్నారు.

ప్రభుత్వ వైఫల్యాలపై ప్రజా గొంతుక అయ్యే అవకాశం జఋఖకి ప్రజలు ఇస్తే.. ప్రతిపక్ష హోదా ఇస్తేనే అసెంబ్లీకి వస్తామని అనడం సిగ్గు చేటు అని షర్మిల విమర్శించారు. ప్రతిపక్షం లేకుంటే సభలోనే ప్రజాపక్షం అవ్వాలని ఇంగితం కూడా లేకపోవడం బాధాకరమన్నారు. 1994లో కాంగ్రెస్ పార్టీ 26 సీట్లకే పరిమితం అయినా.. కుంగిపోలేదని.. మీ లెక్క హోదా కావాలని మారం చేయలేదని గుర్తుచేశారు. 26 మంది సభ్యులతో సభలో ప్రజల పక్షంగా నిలబడ్డామని తెలిపారు. ఎన్నో సమస్యలపై ఆనాడు టీడీపీ ప్రభుత్వానికి కాంగ్రెస్ పార్టీ చుక్కలు చూపించిందని అన్నారు. 2014లో కేంద్రంలో 44 సీట్లకే పరిమితం అయినా, 2019లో 52 సీట్లే వచ్చినా ప్రతిపక్ష హోదా కావాలని అడగలేదని తెలిపారు.

హోదా లేకున్నా రాహుల్ గాంధీ, మల్లికార్జున్ ఖర్గే గార్లు ప్రజా సమస్యలపై తమ గొంతు వినిపించారని షర్మిల తెలిపారు. నియంత మోదీ నిర్లక్ష్యాన్ని ఎండగట్టారని పేర్కొన్నారు. దేశ ప్రజల సమస్యలపై కాంగ్రెస్ గొంతుకగా మారిందని తెలిపారు. ఇప్పటికైనా మీ పిచ్చితనాన్ని పక్కన పెట్టి అసెంబ్లీకి వెళ్లండని సూచించారు. కూటమి నిర్లక్ష్యాన్ని ఎండగట్టాలని తెలిపారు. అసెంబ్లీకి వెళ్ళే దమ్ము ధైర్యం లేకుంటే జఋఖ శాసనసభా పక్షం మొత్తం రాజీనామాలు చేయాలని డిమాండ్ చేశారు. అప్పుడు ఇంట్లో కాదు..ఎక్కడైనా కూర్చుని తాపీగా మాట్లాడుకోండని సెటైర్ వేశారు.

# కలెక్టర్ కారుపై రాళ్లతో దాడి చేసిన రైతులు



హైదరాబాద్, నవంబర్ 11:వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ కారుపై లగచర్ల గ్రామస్థులు రాళు విసిరారు. ఫార్మా విలేజ్ కోసం భూములు ఇచ్చే రైతులతో చర్చించేందుకు స్థానిక తహసీల్దారుతో కలిసి కలెక్టర్ ఆ గ్రామానికి వచ్చారు. ఈ సమయంలో రైతులు వారి కారుపై రాళ్లతో దాడి చేశారు. ఫార్మా విలేజ్ భూసేకరణలో భాగంగా రైతులతో చర్చించే ందుకు వారు వచ్చారు.లగచర్ల గ్రామానికి రెండు కిలోమీటర్ల దూరంలో అధికారులు గ్రామసభను పెట్టారు. గ్రామసభ వద్ద భారీగా పోలీసులను మోహరించారు. ఊరి బయట చర్చలకు ఏర్పాట్లు చేయడంపై రైతులు అభ్యంతరం వ్యక్తం చేశారు. కలెక్టర్‌తో చర్చకు గ్రామం వెలుపల ఏర్పాటు చేసిన గ్రామసభకు రైతులు గైర్హాజరయ్యారు.గ్రామసభ వద్ద ఇద్దరు రైతులు అభ్యంతరం వ్యక్తం చేశారు. దీంతో కలెక్టర్ గ్రామానికి వెళ్లారు. కలెక్టర్ గ్రామానికి రాగానే రైతులు ఆయనకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కలెక్టర్ ప్రతీక్ జైన్ వెనక్కి వెళ్లాలని కారుపై రాళ్లు విసిరారు. దీంతో కారు అద్దాలు పగిలాయి.

# రాజన్న సన్నిధిలో మంత్రి పొన్నం, విప్ ఆది, మాజీ మంత్రి కనుమూరి ప్రత్యేక పూజలు



రాజన్న సిరిసిల్ల, నవంబర్ 11: (నేటినిజం ప్రతినిధి): దక్షిణ కాశీగా విరాజుల్లుతున్న వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ దంపతులు, వేములవాడ శాసనసభ్యులు, రాష్ట్ర విప్ ఆది శ్రీనివాస్, మాజీ మంత్రి కనుమూరి బాపిరాజు దంపతులు సోమవారం రాజన్న సన్నిధిలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు.

కార్తీక సోమవారం సందర్భంగా వేములవాడలో శ్రీ రాజ రాజేశ్వరస్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలతో పాటు మొక్కులు చెల్లించుకున్నారు. అంతకుముందు మంత్రి పొన్నం ప్రభాకర్ ఆలయ ప్రాంగణంలోకి రాగానే పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ అఖిల్ మహాజన్ లు పూల మొక్కలు అందజేసి ఘనంగా స్వాగతం పలికారు. స్వామి వారి దర్శనం అనంతరం మహా మంటపంలో ప్రముఖులకు ఆలయ అర్చకులు ఆశీర్వచనం గావించి స్వామివారి చిత్రపటం మహా ప్రసాదాన్ని అందజేసి ఘనంగా సత్కరించారు. వారి వెంట ఆలయ అర్చకులు, అధికారులు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, కాంగ్రెస్ నాయకులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జగన్ రాకపోతే అసెంబ్లీ సమావేశాలేమీ ఆగవు : స్పీకర్ అయ్యన్నపాత్రుడు

అమరావతి, నవంబర్ 11: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, ఏపీ మాజీ సీఎం వైఎస్ జగన్ అసెంబ్లీకి రాకపోతే అసెంబ్లీ సమావేశాలేమీ ఆగవని, చట్టం తన పని తాను చేసుకుపోతుందని శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు అన్నారు. ఈ నెల 22 వరకు అసెంబ్లీ సమావేశాలు సీరియస్‌గా జరుగుతాయని ఆయన స్పష్టంచేశారు.

మంగళవారం బడ్జెట్‌పై అసెంబ్లీ కమిటీ హాల్‌లో ఎమ్మెల్యేలందరికీ శిక్షణ తరగతులు నిర్వహిస్తామని అయ్యన్న చెప్పారు. శనివారం కూడా సభ నిర్వహించాలని నిర్ణయించినట్లు ఆయన తెలిపారు. బిల్లులు, చర్చలకు అనుగుణంగా కొన్ని రోజులు రెండు పూటలా అసెంబ్లీ సమావేశాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఎవరి కోసమో అసెంబ్లీ సమావేశాలు ఆగవని ముఖ్యమంత్రి చంద్రబాబు కూడా స్పష్టం చేసినట్లు తెలిపారు.

ప్రజా సమస్యలపై బాధ్యతాయుతమైన చర్చ జరపడం ఎమ్మెల్యేల బాధ్యత అని సీఎం పేర్కొన్నట్లు అయ్యన్నపాత్రుడు చెప్పారు. 1995లో తెల్లవారుజామున 4 గంటలకు రాత్రి భోజనం చేసిన సందర్భాలు ఉన్నాయని ఈ సందర్భంగా అయ్యన్న గుర్తు చేశారు. ఎమ్మెల్యేలు విధిగా అసెంబ్లీకి హాజరవ్వాలని, చీఫ్ విప్, విప్‌లను మంగళవారం ఖరారు చేస్తామని సీఎం చెప్పినట్టు వెల్లడించారు.

# లారీ కిందకు దూసుకెళ్లిన యువతి.. మానవత్వాన్ని చాటుకున్న కేంద్ర మంత్రి బండి సంజయ్



కరీంనగర్, నవంబర్ 11: కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ మరోసారి తన మానవత్వాన్ని చాటుకున్నారు. వివరాల్లోకి వెళ్తే.. కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గం సింగాపూరం సమీపంలో ఓ యువతి రోడ్డు ప్రమాదానికి గురైంది. మానకొండూర్ మండలం ఖిల్లడ గ్రామానికి చెందిన దివ్యశ్రీ అనే యువతి ప్రమాదవశాత్తు లారీ కింద ఇరుక్కుపోయింది. ఇదే సమయంలో ములుగు పర్యటనకు వెళుతున్న బండి సంజయ్ ప్రమాదాన్ని గమనించి తన వాహనాన్ని పక్కకు ఆపారు.

అటువైపు వెళ్తున్న లారీలను ఆపి జాకీలు, కత్తెర తెప్పించి సహాయక చర్యలు చేపట్టారు. స్థానికులు యువతి జుట్టు కత్తిరించి లారీ కింద నుంచి బయటకు తీసి ప్రాణాలు కాపాడారు. గాయపడిన యువతిని కరీంనగర్‌లోని ఓ ప్రైవేట్ హాస్పిటల్‌కు తరలించారు. కాగా, చికిత్సకు అయ్యే ఖర్చును తానే చెల్లిస్తానని మంత్రి సంజయ్ హాస్పిటల్ వర్గాలకు తెలిపారు. సకాలంలో స్పందించి యువతిని కాపాడిన మంత్రిని పలువురు ప్రశంసించారు.

# గిరిజన మహిళను పెళ్లి చేసుకుంటే.. భూ బదలాయింపు ఉండదు: కేంద్ర మంత్రి అమిత్ షా

న్యూఢిల్లీ, నవంబర్ 11: జార్ఖండ్‌కు చెందిన గిరిజన మహిళను ఎవరైనా చొరబాటుదారులు పెళ్లి చేసుకుంటే, వాళ్లకు పట్టా భూములను ఇవ్వబోమని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా తెలిపారు. సెరైకేలాలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల ప్రచార సభలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.. ఒకవేళ బీజేపీ అధికారంలోకి వస్తే, చొరబాటుదారులకు భూమి బదలాయింపును నిలిపివేసే చట్టాన్ని రూపొందించనున్నట్లు చెప్పారు. బంగ్లాదేశ్ నుంచి వలస వస్తున్న వారిని చొరబాటుదారులు భావిస్తే మంత్రి ఆ వ్యాఖ్యలు చేసినట్లు తెలుస్తోంది.

మన కూతుళ్లను పెళ్లి చేసుకున్న చొరబాటుదారులు మన భూమిని లాక్కుంటున్నారని, గిరిజన మహిళను పెళ్లి చేసుకుంటే జరిగే భూ బదలాయింపు ప్రక్రియను అడ్డుకునేందుకు చట్టాన్ని తేనున్నట్లు చెప్పారు. చొరబాటుదారుల్ని గుర్తించేందుకు ఓ కమిటీని ఏర్పాటు చేస్తామని, ఆ చొరబాటుదారుల నుంచి భూమిని తిరిగి లాక్కుంటామని మంత్రి పేర్కొన్నారు. బంగ్లాదేశీ చొరబాటుదారులకు జేఎంఎం, కాంగ్రెస్, ఆర్జేడీ మద్దతు నిలుస్తున్నాయని ఇటీవల ప్రధాని మోదీ కూడా తన ప్రసంగంలో ఆరోపించారు.

# వడ్ల బోనస్ ఎగ్గొట్టేందుకే లేట్.. మిత్తీతో సహా కేంద్రమే ఇస్తోంది

-సుతిలి తాడుతోపాటు రవాణా ఖర్చులన్నీ కేంద్రమే భరిస్తోంది
-వడ్ల కొనడానికి నొప్పేం వస్తోంది
-సీఎం రేవంత్‌ను ప్రశ్నించిన కేంద్ర మంత్రి బండి సంజయ్
-ఏం సాధించారని ప్రజా విజయోత్సవాలు?
-ప్రజా వంచన ఉత్సవాలు చేసుకోండి
-శంకరపట్నంలో వడ్ల కొనుగోలు కేంద్రాల పరిశీలన

కరీంనగర్, నవంబర్ 11: కాంగ్రెస్ ప్రభుత్వం బోనస్ ఎగ్గొట్టేందుకు వడ్ల కొనుగోళ్లు చేయకుండా జాప్యం చేస్తోందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. బ్రోకర్ల నుండి కమీషన్లు దండుకునేందుకు రైతుల ప్రయోజనాలను బలి పెడుతున్నారని ఆయన ధ్వజమెత్తారు. శంకరపట్నం మండలం కొత్తగట్టు వద్ద బీజేపీ నాయకులతో కలిసి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వడ్ల పైసలన్నీ మిత్తీతోసహా కేంద్రమే చెల్లిస్తోందన్నారు. వడ్లు కొనడానికి నొప్పి ఏందని ప్రశ్నించారు. వడ్ల కొనుగోలు విషయంలో రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన యాక్షన్ ప్లాన్ కు, ఆచరణకు పొంతనే లేదన్నారు. కొనుగోలు కేంద్రాలు కూడా నేటికీ పూర్తిగా ప్రారంభించలేదని మండ పడ్డారు.

ఏడాది పాలనపై కాంగ్రెస్ పార్టీ ప్రజా విజయోత్సవాలు నిర్వహించాలని నిర్ణయించడంపై కేంద్ర మంత్రి మండిపడ్డారు. ఏం సాధించారని ప్రజా విజయోత్సవాలు చేసుకుంటున్నారు అంటూ నిలదీశారు. నమ్మించి ఓట్లేయించుకుని మోసం చేసినందుకు ప్రజా వంచన ఉత్సవాలు చేసుకోండి అంటూ తన దైనశైలిలో అన్నారు.

రైతులను అరిగోసపెట్టి దోచుకోవడమేనా కాంగ్రెస్ పాలనంటే ఇదేనారైతు ప్రభుత్వమని బండి ప్రశ్నించారు. ఈ ఖరీఫ్ సీజన్ లో 95 లక్షల మెట్రిక్ టన్నుల వడ్లు పండిస్తే బహిరంగ మార్కెట్ అవసరాలకు 40



లక్షల వడ్లు పోతే, మిగిలిన 55 లక్షల మెట్రిక్ టన్నుల వడ్ల కొనుగోలుకు సంబంధించి పైసలన్నీ చెల్లించేందుకు కూడా కేంద్రం సిద్ధంగా ఉందన్నారు. చివరకు వడ్ల కొనుగోలు కోసం రాష్ట్ర ప్రభుత్వం బయట నుండి అప్పు తీసుకుంటే.. ఆ డబ్బులకు మిత్తీ కూడా కేంద్రమే వడ్డీ చెల్లిస్తోందని చెప్పారు.

రాష్ట్రంలోని ఆలయాలపై వరుస దాడులు జరుగుతున్నా కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని బండి అన్నారు. మొన్ననే శంషాబాద్ హనుమాన్ ఆలయంలో నవగ్రహాలను ధ్వంసం చేశారన్నారు . ఆ ఘటన మరవక ముందే శంషాబాద్ లోనే మళ్లీ గుడిని సల్మాన్ అనేటోడు దాడి చేశారన్నారు. వరుస ఘటనలను చూస్తుంటే కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఆలయాలను ధ్వంసం చేసేందుకు ప్రత్యేక దళాలు ఏమైనా వచ్చాయా? అనే అనుమానం కలుగుతోందన్నారు.

# ఆగి ఉన్న లారీని ఢీకొట్టిన కారు.. ఇద్దరి పరిస్థితి విషమం

వరంగల్, నవంబర్ 11:జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రం లోని బాంబులగడ్డ సమీపంలో ఇవాళ తెల్లవారుజామున ఆగి ఉన్న లారీని కారు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కారులో వున్న ముగ్గురు వ్యక్తులకు తీవ్ర గాయాలు కాగా.. అందులో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిసింది.

స్థానికులు 108కు సమాచారం ఇవ్వడంతో క్షతగాత్రులను జిల్లా జనరల్ ఆసుపత్రికి తరలించారు. ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# కవ్వాలలో ఖనిజ నిక్షేపాలు.. విదేశీ బృందం పరిశోధన

ఆదిలాబాద్, నవంబర్ 11: ఆదిలాబాద్ జిల్లాలోని కవ్వాల అభయారణ్యంలోని ఖనిజాలు, శిలల పరిశోధన కోసం స్లొవేకియా విద్యార్థుల బృందం ఆదివారం పర్యటించింది. కర్నాటకలోని బెంగళూరుకు చెందిన ప్రముఖ భూగోళ ఖనిజ ,శిలల శాస్త్రవేత్త, డైరెక్టరు మంజుషా మహాజన్ ఆధ్వర్యంలో ఆ దేశ బృందం ఉదయం సఫారీ వాహనాల్లో అభయారణ్యంలోని గొందుగూడ, బైసన్ కుంట, మల్యాలలోని వాచ్ టవరు పరిసర ప్రాంతాలకు వెళ్లింది. అక్కడికి చేరుకొని అటవీ అందాలను తిలకించారు. ఆయా ప్రాంతాల్లోని చెట్లు, గుట్టలను, ఇతర ప్రదేశాల్లోని ఖనిజాలు, శిలలను పరిశీలించారు. ఓ పెద్ద చెట్టు అందాలను చూసి ఆ బృందం సభ్యులు ఎంతో మురిసిపోయారు. ఈ సందర్భంగా అడవుల అందాలను చూసి వారందరూ పర్వశించిపోయారు. వారి వెంట స్థానిక ఇన్‌చార్జి రేంజ్ ఆఫీసర్ సుష్మారావు, ఫారెస్ట్ సెక్షన్, బీట్ ఆఫీసర్లు నహీదపర్వీన్, ఎస్.శ్రీనివాస్, కృష్ణమూర్తి, తదితరులున్నారు.

# మౌలానా ఆజాద్ జయంతి సందర్భంగా ఆయనకు శ్రద్ధాంజలి ఘటించిన ప్రధానమంత్రి

న్యూఢిల్లీ, నవంబర్ 11:ఈ రోజు మౌలానా ఆజాద్ జయంతి. ఈ సందర్భంగా ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఆయనకు శ్రద్ధాంజలి ఘటించారు. జ్ఞానానికి ఒక దీప స్తంభంలా మౌలానా ఆజాద్ నిలిచారు, భారత స్వాతంత్ర్య ఉద్యమంలో ఆయన మహత్తర భూమికను నిర్వహించారంటూ శ్రీ నరేంద్ర మోదీ ప్రశంసించారు.

సామాజిక,ప్రసార మాధ్యమ వేదిక 'ఎక్స్'లో ప్రధాని ఈ కింది విధంగా పేర్కొన్నారు:"ఈ రోజు మౌలానా ఆజాద్ జయంతి సందర్భంగా, ఆయనకు శ్రద్ధాంజలి సమర్పిద్దాం. మన దేశ స్వాతంత్ర్యోద్యమంలో ఆయన పోషించిన పాత్రకు, మరి అలాగే జ్ఞానానికి ఒక దీప స్తంభంలా నిలిచినందుకు గాను ఆయనను మనం ఆత్మీయంగా సదా స్మరించుకొంటూ ఉంటాం. ఆయన గొప్ప ఆలోచనపరుడు మాత్రమే కాకుండా, చేయి తిరిగిన రచయిత కూడా. అభివృద్ధి చెందిన భారత్ ను, సాధికారిత కలిగిన భారత్ ను ఆవిష్కరించాలన్న ఆయన దార్శనికత నుంచి మనం సదా ప్రేరణను పొందుతూనే ఉంటాం."

# ఈ ఏడాదిలోనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తాం.. మంత్రి కీలక వ్యాఖ్యలు

హైదరాబాద్, నవంబర్ 11:మహిళలకు ఉచిత బస్సు పథకంపై మంత్రి పార్థసారథి కీలక ప్రకటన చేశారు. ఈ ఏడాదిలోనే ఉచిత బస్సు పథకాన్ని అమలు చేస్తామని తెలిపారు. రాష్ట్ర బడ్జెట్‌కు సంబంధించిన అంశాలపై నిర్వహించిన మీడియా సమావేశంలో పార్థసారథి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ బడ్జెట్ ప్రవేశ పెట్టిందని తెలిపారు.

గత ప్రభుత్వం అధికార దుర్వినియోగానికి పాల్పడిందని.. వ్యవస్థలను ధ్వంసం చేసి పరిపాలన అస్తవ్యస్తం చేసిందని పార్థసారథి మండిపడ్డారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను వైసీపీ సర్కార్ చిన్నాభిన్నం చేసిందని విమర్శించారు.

గత వైసీపీ సర్కార్ రూ.1.35 లక్షల కోట్ల మేర బకాయిలు పెట్టి వెళ్లిపోయిందని చెప్పారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను తిరిగి గాడిన పెట్టేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు.

ఎన్నికలకు ముందు హామీ ఇచ్చిన ప్రకారం సూపర్ సిక్స్ పథకాలను కూటమి ప్రభుత్వం అమలు చేస్తోందని పార్థసారథి అన్నారు. ఇచ్చిన హామీ మేరకు అన్ని పథకాలు అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఇప్పటికే రెండు ప్రధాన హామీలను అమలు చేస్తున్నామని చెప్పారు. కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే పింఛన్లను రూ.3 వేల నుంచి 4 వేలకు పెంచామని తెలిపారు. ఉచిత గ్యాస్ అమలులో భాగంగా రూ.840 కోట్ల నిధులను మంజూరు చేశామని పేర్కొన్నారు. మరో రెండు పథకాల అమలు కోసం ఈ బడ్జెట్‌లో నిధులు కేటాయించామని అన్నారు. తల్లికి వందనం పథకానికి ఈ బడ్జెట్‌లోనే నిధులు కేటాయించామనిచెప్పారు. దీపం పథకాన్ని ఇప్పటికే అమలు చేశామన్నారు.

# బూరుగుపల్లి అడవుల్లో సంచరిస్తున్న పెద్దపులి



ఆదిలాబాద్, నవంబర్ 11:మామడ మండలంలోని బూరుగుపల్లి మొండిగుట్ట అడవుల్లో పెద్దపులి సంచరిస్తున్నట్టు స్థానికులు తెలిపారు. ఆదివారం రాత్రి మహబూబ్ ఘాట్ ఏరియాలో కనిపించిన పెద్దపులి ఇవాళ తెల్లవారుజామున పంట చేలలోకి వెళ్లిన మహిళలకు అడవిలో కనిపించినట్టు బూరుగుపల్లి గ్రామానికి చెందిన మహిళలు అన్నారు.ఈ విషయాన్ని తెలుసుకున్న అటవీశాఖ అధికారులు పులి కనిపించిన బూరుగుపల్లి రాజరాజేశ్వర దేవాలయ పరిసర అటవీ ప్రాంతాన్ని పరిశీలించి పులి అడుగుల్ని గుర్తించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా చుట్టుపక్క గ్రామాల ప్రజలను జాగ్రత్తగా ఉండాలని అటవీ శాఖ అధికారులు సూచించారు.

# ఆచార్య కృపలానీ జయంతి సందర్భంగా ఆయనను స్మరించుకొన్న ప్రధాన మంత్రి

న్యూఢిల్లీ, నవంబర్ 11:ఆచార్య కృపలానీ జయంతి ఈ రోజు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఆయనకు నివాళి అర్పించారు. ఆచార్య కృపలానీ భారతదేశ స్వాతంత్ర్య పోరాటంలో ఒక సమున్నతమైన వ్యక్తి గా ఆయనను స్మరించుకొంటున్నాం. మేధాసంపత్తి, నైతిక నిష్ఠ, ధైర్య సాహసాలు ఆయనలో మూర్తీభవించి ఉన్నాయి అని శ్రీ నరేంద్ర మోదీ అన్నారు. పేద ప్రజలకు, సమాజంలో ఆదరణకు నోచుకోని వర్గాల వారికి సాధికారితను అందించే సమృద్ధమైన, శక్తిమంతమైన భారతదేశాన్ని నిర్మించాలన్న ఆయన పవిత్ర ఆశయాలను నెరవేర్చడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని శ్రీ నరేంద్ర మోదీ పునరుద్ఘాటించారు.సామాజిక ప్రసార మాధ్యమ వేదిక 'ఎక్స్' లో ప్రధాని ఈ కింది విధంగా పేర్కొన్నారు:

"ఆచార్య కృపలానీ జయంతి సందర్భంగా ఆయనను స్మరించుకొంటున్నాను. మన దేశ స్వాతంత్ర్య పోరాటంలో ఆయన ఒక సమున్నత వ్యక్తి; అంతేకాదు, మేధాసంపత్తి, నైతిక నిష్ఠ, ఇంకా ధైర్య-సాహసాలకు ప్రతీకగా నిలిచారు. ప్రజాస్వామ్య విలువలకు, సామాజిక న్యాయ సిద్ధాంతాలకు ఆయన ఎంతో ప్రాధాన్యాన్ని ఇచ్చారు.

అన్యాయానికి వ్యతిరేకంగా పోరాడడానికి ఆచార్య కృపలానీ ఎన్నడూ భయపడలేదు. పేద ప్రజలకు, సమాజంలో ఆదరణకు నోచుకోని వర్గాల వారికి సాధికారితను కల్పించే సమృద్ధమైన, శక్తిమంతమైన భారతదేశాన్నిఆవిష్కరించాలన్న ఆయన పవిత్ర ఆశయనాన్ని నెరవేర్చడానికి మా నిబద్ధతను మేం పునరుద్ఘాటిస్తున్నాం."

# శ్రీ రామకృష్ణ సేవా సమితిలో ఉచిత హోమియోపతి వైద్య శిబిరం



వరంగల్ నవంబర్11.(ఎక్స్ ప్రెస్ న్యూస్ ). హోమియోపతి అసోసియేషన్ వరంగల్ ఆధ్వర్యంలో హన్మకొండ శ్రీ రామకృష్ణ సేవా సమితి ప్రాంగణంలో ఆదివారం ఉచిత హోమియో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో హోమియోపతిక్ డాక్టర్లు లక్ష్మీనారాయణ, పవన్, శ్రీధర్, గీతా, రేవతి, సాయికృష్ణ పేషెంట్లను పరీక్షించి హోమియో వైద్యాన్ని అందించారు.శ్రీ రామకృష్ణ సేవా సమితి పక్షాన ప్రధాన బాధ్యులు విష్ణువర్ధన్ రెడ్డి, శ్రీనివాస స్వామి, సూర్య, చిదర అంజనీ దేవి, బోయినపల్లి పార్వతి, పడిదల అనిత, లక్ష్మీరావు తదితరులు పాల్గొన్నారు. ఇలాగే ప్రతి నెల రెండవ మరియు నాలుగవ ఆదివారాలు ఉచిత హోమియో వైద్య శిబిరం నిర్వహించబడుతుందని ఓరుగల్లు హోమియోపతిక్ మెడికల్ అసోసియేషన్ డాక్టర్లు మరియు సేవా సమితి అధ్యక్షులు కటంగూరు సత్యనారాయణ రెడ్డి తెలిపారు.

# సర్వే అధికారులకు ఝులక్ ఇచ్చిన ఎమ్మెల్యే మాధవరం

హైదరాబాద్, నవంబర్ 11: కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుసర్వే అధికారులకు ఝులక్ ఇచ్చారు. కులగణన సర్వే చేయటానిక అధికారులు ఆయన కార్యాలయానికి చేరుకోగా గతంలో రేవంత్ రెడ్డి మాట్లాడిన వీడియోను అధికారులకు చూపించారు. ఆరోజు సర్వే వద్దని ఇప్పుడు ఏం మోహంతో రేవంత్ రెడ్డి సర్వే చేపడుతున్నారని ప్రశ్నించారు. నాడు ప్రతిపక్షంలో ఉన్న రేవంత్ రెడ్డి.. కేసీఆర్ ప్రభుత్వం చేపట్టిన సర్వేను వ్యతిరేకిస్తూ నోటికొచ్చినట్లు మాట్లాడారని మండిపడ్డారు.

రాజ్యాంగం ద్వారా సంక్రమించిన గోప్యత హక్కులను విరుద్ధంగా ఆస్తులు అంతస్తులు, వాహనాలు, తదితర స్థిర, చర ఆస్తుల వివరాలు ఎలా సేకరిస్తారని అధికారులను నిలదీశారు.

